# నిజాయితీ, నిబద్ధత వైద్యులకు

# అత్యంత అవసరం

- ఎయిమ్స్ ఐదో వార్షికోత్సవంలో పద్మ విభూషణ్ నాగేశ్వర్ రెడ్డి



**బీబీనగర్, ముద్ర:** వైద్య వృత్తిలో నిజాయితీ, నిబద్ధత చాలా ముఖ్యమని, ముఖ్యంగా ఈ వైద్యశాలలో చదువుతున్న వైద్య విద్యార్థులు దీన్ని దృష్టిలో వుంచుకోవాలని ఏఐజీ ఆస్పత్రుల ఫౌండర్ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రపంచంలోని చాలా దేశాలలో వైద్య కళాశాలలకన్నా హైదరాబాద్ బీబీనగర్‌లోని అఖిల భారతీయ వైద్య విజ్ఞాన సంస్థ ( ఎయిమ్స్) అన్ని సౌకర్యాలు కలిగి ఉందన్నారు. ఎయిమ్స్ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం జరిగిన ఐదో వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఉండాల్సిన పది ముఖ్యమైన గుణాలను వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎంతలా అభివృద్ధి చెందినా వైద్యులకు విలువ తగ్గదన్నారు. ముఖ్యంగా వైద్య విద్యార్థులు ఎయిమ్స్ ప్రాంగణంలోని సౌకర్యాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కూడా సక్రమంగా ఉంచుకోవాలని అన్నారు. ఎప్పుడూ ఎవరూ ఓటమికి కుంగిపోకుండా ముందుకు దూసుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు గొప్పవని మదర్ థెరిస్సా చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, వైద్యుడి గొప్పతనాన్ని వివరించారు. దాదాపు అన్ని విభాగాలలోనూ దేశంలోనే నిపుణులైన వైద్యులు పనిచేస్తుండడం ఈ ఆస్పత్రి ప్రత్యేకత అని అన్నారు. ఎయిమ్స్ ద్వారా ఉన్నతస్థాయి వైద్యసేవలు అందించడంలో నిర్విరామంగా కృషి చేస్తున్న వైద్యులను, కార్యనిర్వాహక సంచాలకుడు డాక్టర్ వికాస్ భాటియాను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో అతిథులను ఆహ్వానిస్తూ ఎయిమ్స్ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్ అతిథులను పరిచయం చేశారు. తర్వాత ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా ఇంతవరకు ఎయిమ్స్ లో తాము, తమ విద్యార్థులు ఏ విషయంలోనూ ఓడిపోలేదన్నారు. 1400 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, దీంతో భవనాలతో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఇప్పటిదాకా దాదాపు 10 లక్షల అవుట్ పేషెంట్స్ కు చికిత్స అందించినట్టు చెప్పారు. ముఖ్యంగా పిల్లల వైద్యంలో ఎయిమ్స్ ద్వారా అందిస్తున్న సేవలను, ఎయిమ్స్ సమకూర్చుకున్న వివిధ వైద్య పరికరాల పనితీరును వివరించారు. హైదరాబాద్ లోని యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యూనిసెఫ్) క్షేత్ర కార్యాలయ ముఖ్య అధికారి డాక్టర్ జెలాలమ్ బిర్హాను టెఫాసె మాట్లాడుతూ వికాస్ భాటియా వంటి విజనరీ లీడర్ సారథ్యంలో ఎయిమ్స్ అభివృద్ధి చెందుతోందని అన్నారు. తెలంగాణలో ప్రతి నలుగురు పిల్లలలో ఒకరు పౌష్టికాహారం లోపంతో ఉన్నారన్నారు. ఐదో వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం 1ఇన్ ఛార్జి ప్రొఫెసర్ డాక్టర్ సి.మృదుల ఆధ్వర్యంలో మెడికోలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పరిపాలనా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ వర్గీస్, ఎయిమ్స్ లోని వివిధ విభాగాల వైద్య అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

# వైద్య విద్యార్థులకు సామాజిక దృక్పథం ఉండాలి



బీబీనగర్ ఎయిమ్స్‌పై ముద్రించిన మ్యాగజైన్‌ను విడుదల చేస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా తదితరులు

- ఏషియన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆస్పత్రి చైర్మన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

**బీబీనగర్:** వైద్య వృత్తి చాలా ప్రధానమైనదని, వైద్య విద్యార్థులు సామాజిక దృక్పథంతో ఉంటూ రోగుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని ఏషియన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆస్పత్రి చైర్మన్, పద్మభూషన్ అవార్డు గ్రహీత డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో సోమవారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎయిమ్స్‌లోని విద్యార్థులకు చాలా చక్కటి భవిష్యత్ ఉందన్నారు. వరల్డ్‌లోనే బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాల బెస్ట్‌గా నిలుస్తుందన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నాయన్నారు. ఐదేళ్లలోనే అబ్బురపరిచే విధంగా భవనాల నిర్మాణాలు జరగడం సంతోషదాయకమని అన్నారు. రోగులతో సాన్నిహిత్యం కలిగి ఉండాలని సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా మాట్లాడుతూ.. ఎయిమ్స్‌లోని ఔట్‌పేషెంట్ విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 11లక్షల మంది వైద్య సేవలు పొందారని, 34రకాల వైద్య విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం ఎయిమ్స్ పురోగతిపై ముద్రించిన మ్యాగ్జిన్‌ను డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించడంతో పాటు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జలలీమ్, రాహుల్‌నారంగ్ తదితరులు పాల్గొన్నారు.

11/03/2025 | Yadadri(Yadadri District) | Page : 7
Source : https://epaper.sakshi.com/

వార్త

11 Mar 2025 - Page 9

# నిజాయితీ, నిబద్ధత వైద్యులకు అత్యంత అవసరం

*బీబీనగర్, మార్చి 10 (ప్రభాతవార్త:*



వైద్య వృత్తిలో నిజాయితీ, నిబద్ధత చాలా ముఖ్యమని, ముఖ్యంగా ఈ వైద్యశాలలో చదువుతున్న వైద్య విద్యార్థులు దీన్ని దృష్టిలో వుంచుకోవాలని ఏఐజి ఆస్పత్రుల ఫౌండర్ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఐదవ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా దేశాలలో వైద్య కళాశాలలకన్నా హైదరాబాద్ బీబీనగర్ లోని అఖిల బారతీయ వైద్య విజ్ఞాన సంస్థ ( ఎయిమ్స్) అన్ని సౌకర్యాలు కలిగి ఉందని అన్నారు. వైద్య విద్యార్థులకు ఉండాల్సిన పది ముఖ్యమయిన గుణాలను వివరించారుకార్యక్రమంలో అతిథులను ఆహ్వానిస్తూ ఎయిమ్స్ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్ అతిథులను పరిచయం చేశారు. తర్వాత ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ ఇంతవరకు ఎయిమ్స్ లో తాము, తమ విద్యార్థులు ఏ విషయంలోనూ ఓడిపోలేదని అన్నారు. 1400 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, దీంతో భవనాలతో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. ఎయిమ్స్ పురోగతిని, నూతన భవనాల నిర్మాణాన్ని వివరించారు.. ఇప్పటిదాకా దాదాపు 11 లక్షల అవుట్ పేషెంట్స్ కు చికిత్స అందించినట్టు అన్నారు. ముఖ్యంగా పిల్లల వైద్యంలో ఎయిమ్స్ ద్వారా అందిస్తున్న సేవలను, ఎయిమ్స్ సమకూర్చుకున్న వివిధ వైద్య పరికరాల పనితీరును తెలియపరిచారు. ఎయిమ్స్ లో ఇప్పటివరకు 80!! నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ అనేది ఒక చికిత్స లేదా సర్జరీ కాదని అన్నారు. అన్నిరంగాల వైద్యులు కూడా సమష్టిగా కృషి చేసి అన్ని వర్గాల ప్రజలకు వైద్యసేవలు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా నిరక్ష్యాన్లికి గురైన, మురికివాడల్లో ఉన్న పేదలకు సరైన వైద్య సేవలు అందాలని ఆయన ఆకాంక్షి ంచారు. పరిపాలనా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ వర్గీస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. అయిదో వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం ఇన్ ఛార్జి ప్రొఫెసర్ డాక్టర్ సి.మృదుల ఆధ్వర్యంలో మెడికోలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా , యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యూనిసెఫ్) క్షేత్ర కార్యాలయ ముఖ్య అధికారి డాక్టర్ జెలాలమ్ బి టెఫాసె, ఎయిమ్స్ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్ , అభిషేక్ అరోరా, సంగీత సంపత్ , నితిన్ అశోక్ జాన్ , బిపిన్ వర్గీస్, మృదుల, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

11 Mar 2025 - Page 1




# నిజాయితీ, నిబద్ధత వైద్యులకు అత్యంత అవసరం

**ఎయిమ్స్ అయిదో వార్షికోత్సవంలో పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి**

ఈనాడు
epaper.eenadu.net

# వైద్యులకు నిజాయతీ, నిబద్ధత అవసరం

## ఎయిమ్స్ వార్షికోత్సవంలో పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

**బీబీనగర్, న్యూస్‌టుడే:** వైద్య వృత్తిలో నిజాయతీ, నిబద్ధత చాలా ముఖ్యమని, ఎయిమ్స్‌లో చదువుతున్న వైద్య విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఏఐజీ ఆస్పత్రుల ఫౌండర్ ఛైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎయిమ్స్ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం జరిగిన అయిదో వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఉండాల్సిన పది ముఖ్యమైన గుణాలను వివరించారు. వైద్య వృత్తి దేవుడిచ్చిన వరమని.. రోగులతో ప్రేమతో మెలగాలని, అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు వెతుక్కుంటూ వస్తుందన్నారు. అంతకు ముందు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ.. రూ.1400 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, భవనాలతో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. పిల్లల వైద్యంలో ఎయిమ్స్ ద్వారా అందిస్తున్న సేవలను, సమకూర్చుకున్న వైద్య పరికరాల పనితీరును వివరించారు. యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యూనిసెఫ్) క్షేత్ర కార్యాలయ ముఖ్య అధికారి డాక్టర్ జెలెలామ్ బిర్హాను టిఫాసె మాట్లాడుతూ.. వైద్య రంగంలో భారత్ ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఎయిమ్స్ తొలి బ్యాచ్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు బహూకరించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలు అందించారు. మెడికోల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డిప్యూటీ డైరెక్టర్ బీపీస్ వర్గీస్ అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, అభిషేక్ అరోరా, సంగీత సంపత్, నితిన్ అశోక్ జాన్, మృదుల, ప్రశాంత్ పాల్గొన్నారు.






ఆస్పత్రిలో గోల్డ్ మెడల్ సాధించిన వైద్య విద్యార్థి, తల్లిదండ్రులతో అతిథులు ★ మాట్లాడుతున్న పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి


Date : 11/03/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01